గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం) , న్యూస్‌టుడే : ఇంటికి దూరంగా ఉండి గురుకులాల్లో చదువుకునే

హలో.. బాగున్నారా..

గురుకుల వసతి గృహాల్లో టెలిఫోన్ సదుపాయం

విద్యార్థులు తమ తల్లిదండ్రులను చూడాలని.. ఒకసారి మాట్లాడాలని పరితపిస్తుంటారు. ఈ బెంగ వారి చదువు మీద కూడా ప్రభావం చూపిస్తుంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో టెలిఫోన్ ఏర్పాటు సదుపాయం కల్పించారు. ఈ విద్యా సంవత్సరం గురుకులాల్లో అమల్లోకి తీసుకొచ్చారు. గోపాలపట్నం శివారు మేహాద్రిగెడ్డ గురుకుల పాఠశాలకు ఐదు ఫోన్లు కేటాయించారు. స్మార్టు కార్డుల ద్వారా వాటిని ఈనెల నుంచివినియోగించుకోవచ్చు.

ఇలా.. పనితీరు: విద్యార్థులు ఒకసారి రూ.150 చెల్లిస్తే స్మార్టుకార్డు అందజేస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సమీప బంధువులకు చెందిన ఐదు నంబర్లకు మ్యాపింగ్ చేస్తారు. వాటికి మాత్రమే ఫోన్‌చేసే అవకాశం ఉంటుంది. 100 నుంచి 150 మందికి ఒక టెలిఫోన్ చొప్పున కేటాయించారు. మాట్లాడటం ప్రారంభించిన ఐదు నిమిషాలకు కాల్ కట్ అవుతుంది. ఏడాదిలో వెయ్యి నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఉంటుంది. చదువుకు ఇబ్బంది కలగకుండా సాయంత్రం వేళల్లో నిర్దేశించిన ఒక గంట సమయంలో మాత్రమే మాట్లాడేందుకు అనుమతి ఇస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ ఎం.మృదుల ప్రియదర్శిని పేర్కొన్నారు.

ఫోన్లు వినియోగించుకుంటున్న విద్యార్థినులు

నృత్య వైభవం

కూచిపూడి కళాకేంద్రం వార్షికోత్సవం నేపథ్యంలో కళాభారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన నృత్య ప్రదర్శనలో సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత బాలకొండలరావు, కళాకారులు. – న్యూస్‌టుడే, మద్దిలపాలెం

నేడు కృతజ్ఞతాభివందన సభ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 2004కంటే ముందు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి పాత పింఛను విధానాన్ని వర్తింపజేయడంపై ఉత్తరాంధ్ర ఉద్యోగులు కృతజ్ఞతాభివందన సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అప్పల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఆవరణలో ఈ సభ ఉంటుందన్నారు.

నాన్ మ్యాపింగ్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి

రెండు రోజుల్లో 52 వేల మంది వివరాల సేకరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రత్యేక ఓటరు సంక్షిప్త సవరణ(సర్)లో కీలకమైన నాన్ మ్యాపింగ్ ఓటర్లను గుర్తించే ప్రక్రియను అధికార యంత్రాంగం వేగవంతం చేసింది. ఈసీ ఇచ్చిన గడువు ఇంకా ఆరు రోజులు మిగిలి ఉన్నప్పటికీ శతశాతం డిజిటైజేషన్ పూర్తయింది. అయితే రెండు రోజుల క్రితం నాన్ మ్యాపింగ్ ఓటర్లు దాదాపు 2 లక్షల వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఆబ్సెంట్, వలసలు, డూప్లికేట్, డెత్ (ఏఎస్‌డీడీ) కేటగిరీల్లో మరో 2 లక్షల ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. ఇంకా గడువు ఉన్నందున నాన్ మ్యాపింగ్ పరిధిలో ఉన్న వారి వివరాలను మరోసారి అధికార యంత్రాంగం జల్లెడ పడుతోంది. ★ గత రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా నాన్ మ్యాపింగ్ పరిధిలో ఉన్న 52 వేల మందిని 'సర్' సిబ్బంది గుర్తించారు. ఆ మేరకు డిజిటైజేషన్‌లో మార్పులు చేస్తున్నారు. వలసల జాబితాలో ఉన్న వారి ఇళ్లకు మరోసారి వెళ్లి చుట్టుపక్కల వారిని సంప్రదించి శాశ్వత వలసదారులుగా నమోదు చేస్తున్నారు. మృతి చెందిన వారి కుటుంబసభ్యుల నుంచి మరణ ధ్రువీకరణ పత్రాలు సేకరిస్తున్నారు.

★ **'సర్'పై కలెక్టర్ సమీక్ష:** కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ శనివారం సాయంత్రం పలు రాజకీయ పక్షాలకు చెందిన నాయకులతో 'సర్'పై జిల్లాలో సాధించిన పురోగతిని వివరించారు. బీఎల్‌ఏలకు ఏఎస్‌డీడీ జాబితా అందజేశామని, బీఎల్‌ఓలకు సహకరించాలని ఆయన సూచించారు.

నియోజకవర్గం	నాన్‌మ్యాపింగ్‌లో ఉన్న వారి సంఖ్య
భీమిలి	35,929
విశాఖ తూర్పు	17,053
విశాఖ దక్షిణం	6,984
విశాఖ ఉత్తర	3,076
విశాఖపడమర	19,787
గాజువాక	48,056
పెందుర్తి	17,569
మొత్తం	1,48,454

అలరించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ 'భజన్'

వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, చిత్రంలో ఎమ్మెల్యే శంకరరావు తదితరులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ఆర్ట్ ఆఫ్ లివింగ్ కృషితో ప్రస్తుత కాలంలో యువతలోనూ భక్తిభావం పెరిగిందని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. శనివారం అక్కయ్యపాలెంలోని పోర్టు ఇండోర్ స్టేడియంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ యువ వాలంటీర్ల ఆధ్వర్యంలో 'భజన్ జ్యూమింగ్ 2.ఒ' కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మికత పెరుగుతుందన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే జి.శంకరరావు మాట్లాడుతూ యువత రాత్రి వేళల్లో పబ్‌లకు వెళ్లే సంస్కృతిని వదిలి, ఇటువంటి భక్తి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ విశాఖ నగరమంతా 13,000 మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందిం చామన్నారు. అనంతరం అందరితో ధ్యానం చేయించారు. కార్యక్రమంలో సంస్థ అపెక్స్ సభ్యులు పృథ్వీరాజ్, గీతా శ్రీకాంత్, సీనియర్ సభ్యులు శంకర్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంగీత విభావరిలో కళాకారులు

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను పరామర్శిస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఉప ముఖ్యమంత్రి పవన్‌కు ఎమ్మెల్యే గంటా పరామర్శ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి స్వయంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించుకున్నారు.

మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపేలా ప్రణాళిక

సమావేశంలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, సీపీ శంఖబ్రత బాగ్చీ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్(ఎన్‌సీఓఆర్‌డీ) కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒడిశా నుంచి విజయనగరం సరిహద్దుల మీదుగా జిల్లాలోకి గంజాయి తరలించే మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాలు, నైట్ విజన్ పరికరాలు, స్నిఫర్ డాగ్స్ వినియోగాన్ని పెంచాలన్నారు. సముద్ర మార్గం ద్వారా సింథటిక్ డ్రగ్స్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు జిల్లాలోకి రాకుండా విశాఖ, గంగవరం పోర్టుల కస్టమ్స్, కోస్టుగార్డు, పోలీసు శాఖలు ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. సీపీ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ వరకు 117 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 223 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. 617.29 కిలోల గంజాయి, 10.83 గ్రాముల ఎండీఎంఎ, 3.2 లీటర్ల హాషిష్ ఆయిలు, మూడు ఎల్‌ఎస్‌డీ బ్లాట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. తరచూ మాదకద్రవ్యాల నేరాలకు పాల్పడుతున్న 837 మందిపై డ్రగ్ అఫెండర్ షీట్లు తెరిచామన్నారు. డ్రగ్ డీలర్లపై వేసిన 26 కేసుల్లో వారి ఆర్థిక లావాదేవీలు, ఆస్తులపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సమావేశంలో డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, ఈగల్ అదనపు ఎస్పీ చుక్కా శ్రీనివాస్, సీఐ కల్యాణి, నార్కోటిక్స్, కోస్టుగార్డు, కస్టమ్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'భోగాపురం' బస్సులకు వీల్‌ఛైర్ లిఫ్టులు!!

ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే బస్సులు ఆధునికతను సంతరించుకుంటున్నాయి. సరికొత్త వసతులతో ప్రయాణికులను ఆకర్షిస్తున్నాయి. విజయనగరం జిల్లా భోగాపురంలో త్వరలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుంది. ఆ సమయానికి విశాఖ నుంచి పెద్ద సంఖ్యలో అక్కడికి నడిపేందుకు విద్యుత్తు బస్సులు తీసుకొస్తున్నారు. దాదాపు 50 వరకూ రానున్నాయి. ప్రస్తుతం వచ్చిన ఐదు పర్యావరణ హిత బస్సుల నిర్వహణపై శనివారం చోదకులకు అధికారులు శిక్షణ ఇచ్చారు. గర్భిణులు, వికలాంగులు, వృద్ధులు తేలికగా బస్సులోకి వెళ్లేలా 'వీల్‌ఛైర్ లిఫ్ట్' ఉండటం వీటి ప్రత్యేకత. డ్రైవర్ వద్ద ఉండే రిమోట్‌తో వీటిని నియంత్రిస్తారు.

– ఈనాడు, విశాఖపట్నం

వైద్య పరీక్షా కేంద్రాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నడుపుతున్న ఆసుపత్రులు, క్లినిక్, ల్యాబ్, స్కానింగ్, ఫెర్టిలిటీ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా 'క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 2002' ప్రకారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు తెలిపారు. అనుమతులు పొందని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ వాళ్లందరూ clinicalesttact.ap.gov.in లో, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు pcpndt.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

వన్యప్రాణుల దత్తత!

ఎండాడ, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో వన్యప్రాణుల దత్తత కార్యక్రమం కొనసాగుతోంది. విశాఖ నగరంలోని సీఎంఆర్ టెక్స్‌టైల్స్, జ్యువెలరీకి చెందిన మావూరి వెంకటరావు, పద్మావతి దంపతులు తొమ్మిది రకాల కోతి జాతులను దత్తత తీసుకున్నట్లు క్యూరేటర్ మంగమ్మ తెలిపారు. జూలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు డాక్టర్ భానుబాబు అతి ఎత్తుకు ఎగిరే సార్స్ క్రేన్ పక్షిని దత్తత తీసుకుని ఏడాది ఖర్చు నిమిత్తం రూ.10 వేలను క్యూరేటర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వన్యప్రాణులను దత్తత తీసుకున్నవారికి ధ్రువపత్రం, జ్ఞాపిక అందజేశారు. దత్తత కార్యక్రమంలో సహాయ క్యూరేటర్లు బి.గోపి, పి.వి.చౌదరి, అటవీశాఖ అధికారిణులు బి.భారతి, ఉమాదేవి పాల్గొన్నారు.

కుమార్తెపై తండ్రి అత్యాచారం

సింధియా, న్యూస్‌టుడే : మానసిక సమస్యలతో బాధపడుతున్న కూతురిని కంటికిరెప్పలా చూసుకోవాల్సిన తండ్రే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎట్టకేలకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి మల్కాపురం స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖలోని మల్కాపురం దరి ప్రకాశ్‌నగర్‌లో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ యువతి (23) తల్లిదండ్రులతో కలిసి ఉంటోంది. అయితే ఈనెల 17వ తేదీ రాత్రి ఆమెపై కన్నతండ్రే అత్యాచారం చేయటం తల్లి చూసింది. విస్తుపోయిన ఆమె స్థానికుల సాయంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఈ విషయం తెలుసుకున్న భర్త పరారయ్యాడు. ఎట్టకేలకు నిందితుడిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భార్య ఫిర్యాదుతో అతనిపై కేసు నమోదు చేశారు. బాధితురాలిని వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసుని సీఐ ఇ.నరసింహరావు పర్యవేక్షణలో సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	146	142
లైవ్	173	162
డ్రెస్‌డ్	268	294
స్కిన్‌లెస్	303	304

PUBLIC NOTICE

One of our client intend to purchase the following scheduled mentioned land from AMG india International represented by its authorized signatory **Dr. Arun Kumar K. Mohanty, residing at Visakhapatnam, A.P.**

Any person / Firm having any claim in respect there of by the way of sale, exchange, gift, mortagage, charge, trust, inheritance, possession, lease, lien or otherwise howsoever are requested the same in writing to the undersigned address within 10 days from the date here of failing which, the claim or claims if any of such person or firm will be considered to have been waived and / or abandoned and the sale transaction shall be completed.

SCHEDULE OF THE PROPERTY:

All the piece of land parcel in Narava village, Gantyada mandal, Vizianagaram dist. in LPM No. 2923, 2922, 2921, 2920, 730, 731 (Total ext. 6.67 acres) Ramavaram village, Gantyada mandal, Vizianagaram dist in S.No. 1/1, 2/1A, 2/2. (Total ext. 30.11)

B. NARASINGA RAO (Kumar)
Advocate B.A., L.L.B.
Second floor, KSR Complex,
Dondaparty Jn., Visakhapatnam.
Cell: **9885355102.**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి **ఋణగ్రహీతలు & హామీదారులు: 1. శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి. నెం.30-82-1/29, ప్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. **వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌదువాడ, కె.కోటపాడు - 531034. **వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం - 530046. **2. శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి : అప్పన్న, డి. నెం.30-82-1/29, ప్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. **వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి :అప్పన్న, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌదువాడ, కె.కోటపాడు - 531034. **వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి: అప్పన్న, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం - 530046 వారు **డిమాండ్ నోటీసు ప్రకారం (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.05.04.2024) తేది.04-04-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.43,98,296/-** (అక్షరాల నలభై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు **ప్రస్తుత బకాయి మొత్తము తేది.07.07.2026 నాటికి రూ.58,69,768/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా" పద్ధతిపై" తేది.05-08-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 05-08-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
పెదగంట్యాడ ఎస్.ఆర్.ఓ వద్ద రిజిష్టరు కాబడిన తేది.21.11.2012 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2618/2012 ప్రకారం శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీదేవి, భర్త : సిరిమిశెట్టి పోతురాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, పెద గంట్యాడ సబ్-రిజిష్ట్రార్ ఆఫీస్, జివిఎమ్‌సి పరిధి, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, రోడ్ నెం.3 వద్ద, సర్వే నెం.60/2 లోని ప్లాట్ నెం.29 పార్ట్ (అప్రూవ్డ్ వుడా లే అవుట్ బిఎల్‌పి నెం.36/92)తో కూడిన మొత్తం 267 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తరం వైపు 133.33 చ॥గ॥లు లేదా 111.481 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు దోర్ నెం.30-82-1/29తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఎమ్.వి. ప్రసాద్ గారి భవనం, **దక్షిణం :** ఇట్ల అనురాధ గారికి చెందిన ఆస్తి, **పడమర :** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు. **స్థలం కొలతలు : తూర్పు వైపు:** 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **దక్షిణం వైపు :** 40 అ॥లు లేదా 12.19 మీ॥లు, **పడమర వైపు:** 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **ఉత్తరం వైపు :** 40 అ॥లు లేదా 12.19 మీ॥లు. *గమనిక :* ఋణగ్రహీత తేది.19.04.2025న ఎస్.ఎ. నెం.251/2025 డిఆర్‌టి, విశాఖపట్నంలో దాఖలు చేసినారు. కానీ, స్టే లేదు.	99,50,000/-	9,95,000/-	50,000/-	20-07-2026 నుండి 04-08-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (ఇంఖూటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & **టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను లేదా **CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.96669 09050** వారిని సంప్రదించవచ్చును.

ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ - 2002లోని రూల్ 8(6) ప్రకారం ఋణగ్రహీతలు / డైరెక్టర్ / హామీదారులు / తనఖాదారులు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది:08-07-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి **ఋణగ్రహీత(లు): మెస్సర్స్ శ్రీ సంపత్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ తన్నీరు హరి ప్రసాద్‌రావు,** తండ్రి: శ్రీ యల్లమంద, దోర్ నెం.1-8-23, ప్లాట్ నెం.34, సెక్టార్ 5, యంవిపి కాలనీ, విశాఖపట్నం-530017. **శ్రీ తన్నీరు హరిప్రసాద్ రావు (ప్రొప్రయిటర్ & వ్యక్తిగత హామీదారు),** దోర్ నెం.1-8-23, ప్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలని, విశాఖపట్నం-530017. **వేరొక చిరునామా: శ్రీ తన్నీరు హరి ప్రసాద్‌రావు (ప్రొప్రయిటర్ & వ్యక్తిగత హామీదారు),** దోర్ నెం.4-9-518, వినాయక నగర్ కాలనీ, కమ్యూనిటి హాల్ దగ్గర, హయత్ నగర్, కె.వి.రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501505. **శ్రీ గుంజి హనుమంత రావు (వ్యక్తిగత హామీదారు),** తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, ద